చెన్నై | బుధవారం |
ఫిబ్రవరి | 6 | 2019
సాక్షి

# నేడు అంతర్జాతీయ సర్జికల్ వర్క్‌షాప్

కొరుక్కుపేట: విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించేందుకు గాను శ్రీ రామచంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ సర్జికల్ వర్క్‌షాప్‌ను బుధవారం నిర్వహించను న్నారు. ఈ మేరకు సదస్సు నిర్వాహకులు ఓ ప్రకటనలో పేర్కొంటూ శస్త్రచికిత్సలపై వైద్య విద్యార్థుల్లో అవగాహన కోసం, మానవ మృతదేహాలను భద్రపరిచే విధంగా అత్యాధు నిక ఎంబామింగ్ ప్రక్రియ గురించి విద్యార్థు లకు వివరించనున్నట్టు తెలిపారు. ఈ వర్క్ షాప్‌లో దేశ విదేశాల నుంచి 300 మంది అనాటమీ వైద్య నిపుణులు హాజరు కాను న్నట్టు తెలిపారు.